## శంఖుస్థాపనల మీద వున్న ధ్యాస వరదబాధితులపై లేదా..?:సీపీఎం



4


# కెరటం న్యూస్

( సామాన్యుడి ఆయుధం )

శుక్రవారం 11 అక్టోబర్ 2024 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ


## ఘనంగా సద్దుల బతుకమ్మ..

- ఆడి పాడి అలరించిన మహిళలు



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ :** సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతిరూపం ప్రకృతి పండుగ బతుకమ్మ అని మహిళలు అన్నారు . తొమ్మిది వ రోజు సాయంత్రం ఖమ్మం మున్నేరు వద్ద ఘనంగా నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో నరిమానులు కలిసిమెలిసి ఆడిరు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొమ్మిదిరోజులపాటు గౌరమ్మను కొలుచుకొంటూ బతుకమ్మలు పేర్చి ఆడుతూపాడుతూ మహిళలు సంబురంగా నిర్వహించుకునే గొప్ప పండుగ అని అన్నారు. బతుకమ్మ వేడుకల్లో జిల్లాలోని వివిధవర్గాల మహిళలంతా కలిసికట్టుగా పాల్గొన్నారు.

# రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులు నాణ్యతతో పూర్తి చేయాలి

- మంత్రి తుమ్మల

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

గ్రామాలలో చేపట్టిన రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులు నాణ్యతతో త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అధికారులను ఆదేశించారు. గురువారం మంత్రి, అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ తో కలిసి రఘునాథపాలెం మండలంలో పలు గ్రామాలలో పర్యటించి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. రఘునాథపాలెం మండలంలో మంత్రి పర్యటించి ఎం.జి.ఎన్.ఆర్.ఈ.జి.ఎస్. నిధులు అంచనా విలువ రూ. 51.50 లక్షలతో మిగతా 2లో..



## శ్రీ కోట మైసమ్మ తల్లి జాతర నేపథ్యంలో ఈ నెల 12వ తేదీ నుండి ట్రాఫిక్ మళ్ళింపు

5



## "పే బ్యాక్ టు సొసైటీ" ఆధ్వర్యంలో మెడిసిన్ విద్యార్థినికి ఆర్థిక సహాయం

2



## రతన్ టాటా మరణం పట్ల మాజీ ఎంపీ నామ సంతాపం

హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్

భారతదేశం దిగ్గజ పారిశ్రామికవేత్త మరియు గొప్ప మానవతావాది రతన్ టాటా మరణం పట్ల మాజీ ఎంపీ నామ ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు . భారతదేశ పారిశ్రామిక రంగంలో ఆయన చెరగని ముద్ర వేశారని, సామాజిక సేవలో ఆయనే యావత్ దేశానికి ఆదర్శంగా నిలిచారని నామ పేర్కొన్నారు. రతన్ టాటా వ్యాపార అభివృద్ధే కాకుండా, సామాజిక స్పృహతో కూడిన వ్యాపార విధానాలను తీసుకువచ్చారని, ఎంతోమంది మిగతా 2లో..



# రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులు నాణ్యతతో పూర్తి చేయాలి

(మొదటిపేజీ తరువాయి..)

వి.వి. పాలెంలో చేపట్టిన అంతర్గత (14) సి.సి. రోడ్డు నిర్మాణ పనులకు, రూ. 68 లక్షలతో చింతగుర్తి గ్రామంలో చేపట్టిన (13 ) సి.సి. రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులకు, రూ. 45 లక్షల 50 వేలతో గణేశ్వరంలో చేపట్టిన (24) సి.సి. రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులకు, రూ. 12 లక్షలతో చెరువు కొమ్ము తండాలో చేపట్టిన (5) సి.సి. రోడ్డు నిర్మాణ పనులకు, రూ. 20 లక్షలతో వేపకుంట్లలో చేపట్టిన (3 ) సి.సి. రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులకు శంఖుస్థాపనలు చేసారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, వివిపాలేం గ్రామంలో ఐడిసి కార్పోరేషన్ క్రింద ప్రాజెక్టులో ట్రాన్స్ ఫార్మర్ త్వరితగతిన ఏర్పాటు చేయాలని సూచించారు.మిషన్ భగీరథ త్రాగు నీటి సరఫరా సమస్యల వివరాలను తెలుసుకున్న మంత్రి వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారుల కు పలు సూచనలు చేశారు. చింతగుర్తి గ్రామంలో ఉన్న విద్యుత్ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, అవసరమైన మేర విద్యుత్ స్తంభాలకు ప్రతిపాదనలు సమర్పించాలని మంత్రి విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ ను ఆదేశించారు. గ్రామంలో నూతన ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని రెవెన్యూ అధికారులకు సూచించారు. చెరువులకు సర్వే నిర్వహించి ఆక్రమణలకు గురికాకుండా ట్రెంచ్ ఏర్పాటు చేయాలని, చెరువు కొమ్ము గ్రామంలో పాత పైప్ లైన్ కు మరమ్మతు చేయించాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రతన్ టాటా మరణం పట్ల మాజీ ఎంపీ నామ సంతాపం

(మొదటిపేజీ తరువాయి..)

పారిశ్రామికవేత్తలకు స్ఫూర్తిగా నిలిచారని నామ అభిప్రాయపడ్డారు. పేద, బలహీన వర్గాల కోసం ఆయన చేసిన కృషి అమూల్యమని, ఆయనకు ఉన్న నిబద్ధత భారతీయ యువతకు ఓ పాఠమని పేర్కొన్నారు.రతన్ టాటా, టాటా గ్రూప్ చైర్మన్‌గా దేశంలో వ్యాపార రంగానికి మాత్రమే కాకుండా, సామాజిక సేవలోనూ గొప్ప మార్గదర్శకుడిగా నిలిచారు. ఆయన ఆధ్వర్యంలో టాటా గ్రూప్ ఎన్నో విస్తృత కార్యక్రమాలను చేపట్టి పేదలకు సేవలందించింది. టాటా ట్రస్ట్‌ల ద్వారా ఆయన పేదల ఆరోగ్య సంరక్షణ, విద్య, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వంటి అంశాల్లో ఎంతో సహకారం అందించారన్నారు. రతన్ టాటా మరణం భారత పారిశ్రామిక రంగానికి, దేశానికి తీరని లోటన్నారు. ఆయన ఆలోచనలు, విశ్వాసాలు నేటి పారిశ్రామిక సమాజానికి, భావితరాలకు స్ఫూర్తిదాయకంగా ఉంటాయన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలి భగవంతున్ని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేస్తున్నాను అని నామ తన సంతాప ప్రకటనలో పేర్కొన్నారు.

## "పే బ్యాక్ టు సొసైటీ" ఆధ్వర్యంలో మెడిసిన్ విద్యార్థినికి ఆర్థిక సహాయం



**వైరా, కెరటం న్యూస్ ప్రతినిధి:** వైరా మున్సిపాలిటీ దిద్దిపుడి కి చెందిన శ్రీహర్షిత ప్రభుత్వ గురుకులాల్లో ఇంటర్ వరకు చదివి ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఎమ్ బి బి ఎస్ సీటు సాధించి, కనీస%శీ% ఫీజు కట్టలేని వార్త ను చుసిన "పే బ్యాక్ టు సొసైటీ" స్థాపకులు జంగం లక్ష్మణ్ రావు స్పందించి ప్రసార మధ్యమాల్లో ఒక వార్త పత్రికలో వచ్చిన న్యూస్ చూసి ఉద్యోగుల దాతల సహాయం కోసం ఫోకస్ చేయడంతో దాతలు స్పందించి ముందుకు వచ్చి సహాయం చేయడం జరిగినది. వారందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ, పేద విద్యార్థుల ఉన్నత చదువులకు ఆసరాగా ఏర్పాటు చేసిన "పే బ్యాక్ టు సొసైటీ" తరపున వారి సభ్యులు సర్కిల్ ఇనస్పెక్టర్ డి ప్రతాప్, డా నవ్యకాంత్, డి జగదీశ్, కె విజయ్, డి రవికుమార్ , ఏండి నూరుద్దీన్ మొదలగు వారు అందించిన ఆర్థిక సహాయాన్ని సొసైటీ స్థాపకులు %�à% బాద్యులు జె లక్ష్మణ్ రావు, చి హెచ్ కనకయ్య, గూడ సాయిబాబు, బలమెల మోహనరావు, కె యోహాను తదితరులు "శ్రీహర్షిత" ను సన్మానించి, పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగినది.

## నందిని విక్రమార్కకు ఘన స్వాగతం




**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ :** విదేశీ పర్యటన విజయవంతంగా ముగించుకుని నేడు హైదరాబాద్కు తిరిగివచ్చిన తెలంగాణ ఉప ముఖ్యమంత్రివర్యులు గౌరవ శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారి సతీమణి మా ఫౌండేషన్ చైర్మన్ నందిని విక్రమార్క గారికి శంషాబాద్ విమానాశ్రయంలో స్వాగతం పలికిన మధిర మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూర%శీ% శెట్టి కిషోర్ పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మిర్యాల వెంకటరమణ గుప్త మధిర మున్సిపాలిటీ కౌన్సిలర్ మల్లాది వాసు మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ధారా బాలరాజు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అద్దంకి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు పాలేరు నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి పర్యటన



**ఖమ్మం రూరల్ , కెరటం న్యూస్ ప్రతినిధి:** తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పాలేరు నియోజకవర్గంలో ఈ రోజు (గురువారం) పర్యటించనున్నారు. పర్యటనలో భాగంగా సాయంత్రం 05.00గంటలకు ఖమ్మం రూరల్ మండలం మద్దులపల్లి గ్రామంలో జరిగే మద్దులపల్లి మార్కెట్ నూతన పాలకవర్గ ప్రమాణస్వీకారంలో పాల్గొంటారు. అనంతరం రాత్రి 07.30 గంటలకు కూసుమంచి మండలం పెరిక సింగారంలో జరిగే బతుకమ్మ వేడుకల్లో, రాత్రి 08.30గంటలకు ఖమ్మం రూరల్ మండలం సత్యనారాయణపురం గ్రామంలో జరిగే బతుకమ్మ వేడుకల్లో పాల్గొంటారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై మంత్రి పొంగులేటి పర్యటనను విజయవంతం చేయగలరు.

# ఘనంగా నాగటి నారాయణ ద్వితీయ వర్ధంతి సభ



**ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్ :** ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు అమరజీవి కామ్రేడ్ నాగటి నారాయణ గారి ద్వితీయ వర్ధంతి సభ గురువారం టిఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యాలయం నందు పారుపల్లి. నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగినది. ఈ సభకు టీఎస్ యుటిఎఫ్ సీనియర్ నాయకులు జియావుద్దీన్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ నాగటి నారాయణ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా, ప్రధాన కార్యదర్శిగా 13 సంవత్సరాలు పనిచేసి ఉపాధ్యాయ రంగంలోని వివిధ సమస్యలను గుర్తించి అనేక ఉద్యమాలు నిర్వహించి, సమస్యల పరిష్కారం కోసం ,ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించడం కోసం వారు చేసిన కృషి మరువలేనిదని , అప్రెంటిస్ విధానం రద్దు చేయడంలో,ఉపాధ్యాయులకు నోషనల్ ఇంక్రిమెంట్లు సాధించడంలో మరియు టైం స్కేల్ సాధనలో వారు చేసిన ఉద్యమాలు ఉపాధ్యాయ రంగం మరువలేనిదని, పిఆర్సి కమిటీలతో అర్థవంతంగా చర్చించి మెరుగైన పిఆర్సి సాధించడం కోసం విశేష కృషి చేశారని, ఉపాధ్యాయుల హోదాని, ఔన్నత్యాన్ని నిలబెట్టుటకు కృషి చేశారని, తెలంగాణ రాష్ట్రంలో పేరెంట్ టీచర్స్ అసోసియేషన్ ఏర్పాటు చేసి తద్వారా విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేశారని తెలిపారు. మారుమూల గ్రామంలో పుట్టి మండల, జిల్లా, రాష్ట్ర ,అఖిల భారత స్థాయిలో నాయకుడిగా రాణించి, అనేక ఉద్యమాలు నిర్మించి ఉద్యోగుల, ఉపాధ్యాయులకు అనేక సౌకర్యాల కల్పనలో అగ్రభాగాన ముందుండి పోరాడారని, ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించుకోవడమే నారాయణ గారికి ఇచ్చే ఘనమైన నివాళి అని వారు నారాయణ గారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నరసింహారావు, రాందాస్, గోపీచంద్,స్వామి, జిల్లా అధ్యక్షులు జి.వి.నాగమల్లేశ్వరరావు, వల్లంకొండ.రాంబాబు, షేక్. రంజాన్, ఉద్దండ్ షరీఫ్, మహేష్, నాగేశ్వరరావు, నారాయణ గారి కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చెరుకుమల్లి సీతయ్య మృతికి నున్నా నాగేశ్వరరావు నివాళులు



**వైరా, కెరటం న్యూస్ :** ఇటీవల విద్యుద్ఘాతంతో మృతి చెందిన చెరుకుమల్లి సీతయ్య చిత్రపటానికి సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కొణిజర్ల మండలం చిన్న మునగాల గ్రామానికి చెందిన చెరుకుమల్లి సీతయ్య వైరా ఐఎంఎల్ డిపోలో సేల్స్ రిప్రజెంటేటివ్ గా పనిచేస్తూ వైరాలో స్థిరపడ్డారు. సెప్టెంబర్ 28వ తేదీన విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందారు. గురువారం దిశ దిన కార్యక్రమం సందర్భంగా సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ, వైరా టౌన్, కొణిజర్ల మండలాల కార్యదర్శులు సుంకర సుధాకర్, చెరుకుమల్లి కుటుంబరావు చెరుకుమల్లి సీతయ్య చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. వీరితోపాటు వైరా పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు చింతనిప్పు చలపతిరావు, పట్టణ కమిటీ సభ్యులు పైడిపల్లి సాంబశివరావు, సంక్రాంతి నర్సయ్య, అనుమోలు రామారావు, గుడిమెట్ల మోహన్ రావు, గొల్లపూడి ప్రకాశరావు, డివైఎఫ్ఐ వైరా డివిజన్ మాజీ కార్యదర్శి వర్మ, పలు రాజకీయ పార్టీల నాయకులు, బంధువులు, స్నేహితులు, తదితరులు నివాళులు అర్పించారు.

## మిత్రుడు బొప్పన గాంధీ పాడే మోసిన మాజీ ఎంపీ నామ



**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్:** ఖమ్మం పట్టణానికి చెందిన ప్రముఖ గ్రానైట్ వ్యాపారి బొప్పన గాంధీ మృతి పట్ల బీఆర్ఎస్ మాజీ లోక్‌సభపక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు సంతాపం తెలిపారు. చిరకాల మిత్రుడిని కోల్పోవడం బాధాకరమని ఆయన పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా గ్రానైట్ పరిశ్రమ అభివృద్ధిలో గాంధీ చేసిన కృషి మరువలేనిదని, పరిశ్రమను ఉన్నతస్థాయికి తీసుకెళ్లడంలో ఆయన పాత్ర విశేషమని అభినందించారు. కొద్ది రోజుల క్రితం అమెరికాలో మృతి చెందిన బొప్పన గాంధీ భౌతికకాయాన్ని గురువారం నాడు ఖమ్మం నగరంలోని బ్యాంకు కాలనీలోని సృజన అపార్ట్‌మెంట్‌లో ఉన్న వారి నివాసానికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా నామ నాగేశ్వరరావు, నామ సోదరుడు శీతయ్య పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం గాంధీ కుటుంబ సభ్యులను నామ పరామర్శించి, ఆప్తమిత్రుడి పాడే మోసి తమ మధ్య ఉన్న స్నేహ బంధం ఎలాంటిదో చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు, నామ కుటుంబ సభ్యులు, పలువురు రాజకీయ నాయకులు, గ్రానైట్ యజమానులు, బొప్పన గాంధీ శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

# ఆదిశక్తి దుర్గామాత కరుణాకటాక్షాలు మనందరికీ ఉండాలి

- డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల



**కొత్తగూడెం, కెరటం న్యూస్:** ఆదిశక్తి దుర్గామాత కరుణాకటాక్షాలు మనందరికీ ఉండాలని, ఆమె ఆశీస్సులే మనకు శ్రీరామరక్ష అని రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా గురువారం దుర్గాష్టమి సందర్భంగా పాల్వంచ పట్టణ పరిధిలోని పలు ఉత్సవ మండపాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక బొల్లోరిగూడెం లోని శ్రీ లలిత కామేశ్వరస్వామి దేవాలయంలో చండీహోమం నిర్వహించారు. లలిత సహస్రనామాలతో కుంకుమార్చన నిర్వహించారు. రామాలయం వద్ద ఉత్సవ మండపాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజల్లో కొత్వాల పాల్గొని మాట్లాడుతూ జగన్మాత ఆదిపరాశక్తి అమ్మవారి చల్లని చూపు ఉండాలన్నారు. సుమారు 3 వేల మందికి అన్నదానం. ఈ సందర్భంగా రామాలయం ఉత్సవ మండపం వద్ద నిర్వాహకులు సుమారు 3 వేల మంది భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమాన్ని కొత్వాల ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ జడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, లేబర్ సెల్ చైర్మన్ సాదం రామకృష్ణ, నిర్వాహకులు సురేష్, బాడిశ శంకర్ రావు, వెంకట నారాయణ, అశ్విన్, శనగ రామచందర్, కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు, కాపర్తి వెంకటాచారి, కందుకూరి రాము, పైడిపల్లి మహేష్, శాంతివర్ధన్, దానిమేలు, పాబోలు నాగేశ్వరరావు, ధర్మసోత్ ఉపేందర్, భట్టు వీరు, తదితరులు పాల్గొన్నారు.

# శంఖుస్థాపనల మీద వున్న ధ్యాస వరదబాధితులపై లేదా..?:సీపీఎం




ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్ : ఖమ్మం నగరంలో గురువారం ఖమ్మం 3 టౌన్ ప్రాంతం ఎమ్మెస్సార్ ఫంక్షన్ హాల్లో వరదల్లో నష్టపోయిన వారికి నష్టపరిహారం చెల్లించాలని, బాధితులకు ప్రభుత్వం నుండి నష్ట పరిహారం చాలా మందికి బ్యాంకులలో ఇంకా డబ్బులు పడని వారికి వెంటనే వారి ఖాతాలో డబ్బులు జమ చేయాలని సిపిఎం 3 టౌన్ కమిటి ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ రౌండ్ టేబుల్లో సిపిఎం, సిపిఐ, సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్, టీఆర్ఎస్ జిల్లా నాయకులు పాల్గొన్నారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు యర్రా శ్రీకాంత్ అధ్యక్షత వహించారు. రౌండ్ టేబుల్ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, టీఆర్ఎస్ జిల్లా నాయకులు ఆర్జెసి కృష్ణ, సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి గోకినపల్లి వెంకటేశ్వరరావు, సిపిఐ జిల్లా నాయకులు నూనె శశిధర్ మాట్లాడుతూ, జిల్లాలో ఉన్న ముగ్గురు మంత్రులు శంకుస్థాపనలకు ఇచ్చే ప్రాముఖ్యత వరదల్లో నష్టపోయిన ప్రజలకి నష్ట పరిహారం ఇప్పించుటలో చొరవ చూపించడం లేదని అన్నారు. జిల్లా ప్రజలు కాంగ్రెస్ పార్టీ మీద ఎంతో నమ్మకంతో గెలిపిస్తే కాంగ్రెస్ నాయకులు, మంత్రులు ప్రజలను పట్టించుకునే స్థితి లేదని విమర్శించారు. వరదల్లో నష్టపోయిన వారికి నష్ట పరిహారం రు.16,500/- కే పరిమితం చేసి కొంత మందికే డబ్బులు బ్యాంకుల్లో జమ చేశారు. మిగిలిన వారికి ఇంకా బ్యాంకుల్లో జమ కాలేదన్నారు. నష్ట పరిహారం జమ కానివాళ్ళ మున్సిపల్ అధికారులు దగ్గరికి పోయి నష్ట పరిహారం చెల్లించాలని బాధితులు అడిగినా, మున్సిపల్ అధికారులు పట్టించుకునే స్థితి లేదన్నారు. అందుకోసం దీనికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ప్రజలు ఈ నెల 16వ తారీఖున ఎమ్మార్వో కార్యాలయం వద్ద జరిగే ధర్నాలో పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని, అట్లాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నష్టపరిహారం పెంచాలని జరిగే ధర్నాలో పాల్గొనాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు వై.విక్రమ్, యర్రా శ్రీనివాసరావు, ఎం.ఎల్. మాస్ లైన్ నాయకురాలు, సిపిఐ నాయకులు వీరభద్రం, కార్పొరేటర్లు ఎల్లంపల్లి వెంకటరావు, రుద్రగాని ఉపేందర్, తోట ఉపేందర్, ప్రసన్న, మాటేటి నాగేశ్వరరావు, సిపిఎం 3 కార్యదర్శి భూక్యా శ్రీనివాసరావు, వజినేపల్లి శ్రీనివాసరావు, ఎస్.కే.బాబు, రంగు హనుమంతాచారి, మహిళా సంఘం నాయకురాలు అమీనా, రాజు, సిపిఎం జిల్లా నాయకులు నవీన్ రెడ్డి, సుదర్శన్, రబ్బాని, పాపారావు తదితరులు పాల్గొన్నారు.

## టెక్నికల్ అసిస్టెంట్ కుటుంబానికి రూ. 72 వేలు ఆర్థిక సహాయం అందజేసిన ఉపాధి హామీ ఉద్యోగులు



మధిర కెరటం న్యూస్ ప్రతినిధి: మధిర మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ పథకం టెక్నికల్ అసిస్టెంట్ గా పనిచేస్తూ గత నెల 28 వ తేదిన గుండె పోటుతో మృతి చెందిన మందా నాగేశ్వరావు కుటుంబాన్ని ఎర్రుపాలెం మండలం పెద్ద గోపవరం గ్రామంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఆర్ సన్యాసయ్య , అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ చుంచు శ్రీనివాసరావు , మధిర మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి వెంకటేశ్వర్లు పరామర్శించి ఆయన చిత్రపటా నికి పూలమాలలు వేసి నివాళులర్పించా రు. అనంతరం ఉపాధిహామీ పథకంలో పనిచేస్తున్న ఉద్యోగులు అందరు కలిసి ఆర్థికంగా అందించిన 72,000లను జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఆర్ సన్యాసయ్య చేతుల మీదుగా కుటుంబ సభ్యులకు అందజేశారు. తోటి ఉద్యోగి కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలనే మంచి ఆలోచనతో సహాయం చేసిన ఉద్యోగులను డిఆర్డిఓ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా సాంకేతిక సహాయకుల సంఘం అధ్యక్షులు పగిడిపల్లి మనోహర్ రావు, ప్రధాన కార్యదర్శి ఆవుల సంతోష్ కుమార్, గౌరవ సలహాదారులు గద్దల భాస్కర్, సహాయ కార్యదర్శి కార్యదర్శి రేలచెర్ల అనిల్ కుమార్, ఉపాధిహామీ ఉద్యోగులు ఏ పి ఒ కె నాగరాజు, ఇ సి ఎస్ వెంకటేశ్ రేలచర్ల అనిల్ కుమార్, కంప్యూటర్ ఆపరేటర్లు దారా సుధాకర్, సుజాత, రియాజ్, టెక్నికల్ అసిస్టెంట్ లు ఇనుపునూరి నాగేశ్వరావు ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు సహాయ ఉపకరణాలు అందించేందుకు ఎంపిక శిబిరం ఏర్పాటు



కెరటం న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 10 దుమ్ముగూడెం: దివ్యాంగులకు సహా య ఉపకరణాల అందించేందుకు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశాల మేరకు జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఆధ్వర్యంలో అర్టిఫిషియల్ లింబ్ మాన్యుఫ్యాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారి సహకారంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నాలుగు రోజుల దివ్యాంగులకు సహాయ ఉపకరణాలు ఎంపిక కార్యక్రమంలో భాగంగా గురువారం భద్రాచలం మండల పరిషత్ కార్యాలయములో దివ్యాంగుల సహాయ ఉపకరణాల ఎంపిక శిబిరము నిర్వహించారు. ఈ శిబిరంలో 126 మంది దివ్యాంగులను బ్యాటరీ ట్రైసైకిల్స్, ట్రైసైకిల్స్, వీల్ చైర్స్, వినికిడి యంత్రాలు, అంధుల చేతికర్రలు మరియు కృత్రిమ అవయ వాలు, చంకకర్రలు అందించేందుకు ఎంపిక చేసారు. ఈ సహాయ ఉపకరణాలు అలింకో నుండి అందిన వెంటనే పంపిణీ చేయనున్నట్లు, నేటి ఎంపిక శిబిరానికి హాజరు కాలేని వారు 11 తేది న పాల్వంచ ఐ.డి.ఓ.సీ.కార్యాలయం లో జరిగే దివ్యాంగుల ఎంపిక శిబిరానికి హాజరు కావాలని నిర్వహణ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం యం.పి.డి.ఓ, ఈ.ఓ. శ్రీనివాస్, దుమ్ముగూడెం సీ.డి.పి.ఓ. నవ్య శ్రీ, అలింకో సిబ్బంది రష్మి రంజాన్ శెట్టి, అభిషేక్ ద్వివేది, సూపర్వైజర్స్ సౌమ్య, అనసూర్య, రాజేశ్వరి, వర ప్రసాద్, నరేష్, ప్రవీణ్, అంగన్వాడి టీచర్లు, దివ్యాంగులు పాల్గొన్నారు.

## సీతారాంపురం సంగమేశ్వర శివాలయంలో దుర్గదేవీ అవతారంలో భక్తులకు దర్శనం



కెరటం న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 10 దుమ్ముగూడెం: దేవి నవరాత్రులలో భాగంగా మండల పరిధి సీతారాంపురం సంగమేశ్వర శివాలయంలో అష్టమి గురువారం దుర్గాష్టమిగా అష్టమి తిథి నాడు అమ్మవారు ఆదిశక్తిగా అవతరించినట్లు దేవీ దుర్గాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారిని అమ్మవారిని దుర్గాదేవిగా అలంకరించి అష్టోత్తరం సహస్రనామార్చన దుర్గా హోమాది కార్యక్రమాలు నిర్వహించారు. అర్చకులు రాఘవ శర్మ కార్యక్రమాన్ని నిర్వహించగా గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.

## నిత్యవసర సరుకుల ధరలను వెంటనే తగ్గించాలి

- సిపిఐ ఎం జిల్లా కమిటీ సభ్యులు యలమంచి వంశీకృష్ణ



కెరటం న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 10 దుమ్ముగూడెం: పెరిగిన నిత్యావసర సరుకుల ధరలతో పేద మధ్యతరగతి వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నిత్యవసర సరుకుల ధరలను వెంటనే తగ్గించాలని సిపిఎం పార్టీ భద్రాదిలం కొత్తగూడెం జిల్లా కమిటీ సభ్యులు యలమంచి వంశీకృష్ణ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. గురువారం రామచంద్రపురం లో 7వ శాఖా మహాసభ కారం నరసింహారావు అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభలో పాల్గొన్న యలమంచి వంశీకృష్ణ మాట్లాడుతూ ప్రధాని మోడీ దేశ పాలన గాలికి వదిలేసి విదేశీ పర్యటనలు, విద్వేష ప్రసంగాలతో ప్రజలను రెచ్చగొట్టి పాలన కొనసాగిస్తున్నారని విమర్శించారు. అంతర్జాతీయ మార్కెట్లో క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గినప్పటికీ, దేశంలో మాత్రం పెట్రోల్ డీజిల్ ధరలు ఏమాత్రం తగ్గించకుండా ఆయిల్ కంపెనీలకు కోట్లాది రూపాయలు లాభం చేకూర్చే విధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆరోపించారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచి పాందు అచ్చిరాజు, కారం బాబు, కారం కనక, ఇరుప మల్లూరు, సోంది నాగేశ్వరావు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఐశ్వర్య లక్ష్మిగా అమ్మవారికి ప్రత్యేక అలంకరణ, పూజలు



**కెరటం న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 10 దుమ్ముగూడెం:** దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచల దివ్య క్షేత్రం అనుబ ంధ ఆలయం పర్ణశాల శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయంలో దసరా శరన్నవరాత్రి మహోత్సవముల సందర్భంగా ఏడవవ రోజు గురువారం శ్రీ మహాలక్ష్మీ అమ్మవారికి ప్రత్యేక అలంకారంగా ఐశ్వర్య లక్ష్మి అలంకారం చేసి విశేష పూజలు నిర్వహించారు సాయంత్రం కుంకు మార్చన నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనగా భక్తులకు అమ్మవారి తీర్థ ప్రసాధములను అందించారు ఈరోజు జరిగిన కుంకుమార్చన కార్యక్రమంలో ఆలయ అర్చకులు భార్గవాచార్యులు, నరసింహాచార్యులు, శ్రీరంగమ్ వెంకటాచార్యులు, ఆలయ ఇంచార్జి అనిల్ కుమార్ ఆలయ సిబ్బంది పాల్గొన్నారు

## శ్రీ కోట మైసమ్మ తల్లి జాతర నేపథ్యంలో ఈ నెల 12వ తేదీ నుండి ట్రాఫిక్ మళ్ళింపు

**కారేపల్లి కెరటం న్యూస్ ప్రతినిధి:** శ్రీ కోట మైసమ్మ తల్లి జాతర నేపథ్యంలో ఈ నెల 12 వ తేదీ నుండి ట్రాఫిక్ మళ్ళింపువుంటుందని ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి తెలిపారు. ఖమ్మం నుంచి ఇల్లందు వెళ్లే సాధారణ ప్రజల వాహనాలు రఘునాథపాలెం, కామేపల్లి, కారేపల్లి క్రాస్ గాంధీనగర్ , సీతారాంపురం లలితాపురం మీదుగా వెళ్ళాలని సూచించారు.అదేవిధంగా ఇల్లందు నుండి ఖమ్మం వెళ్లే వాహనదారులు లలితాపురం, గాంధీనగర్, సీతారాంపురం, కారేపల్లి క్రాస్, కామేపల్లి, రఘునాధపాలెం, మీదుగా ఖమ్మం వెళ్లాలని తెలిపారు. ముఖ్యంగా భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని ట్రాఫిక్ అంతరాయం లేకుండా సజావుగా కొనసాగేందుకు ప్రతిఒక్కరూసహకారించాలని అన్నారు. వాహనదారులకు కేటాయించబడిన పార్కింగ్ ప్రాంతాలలో మాత్రమే వాహనాలను



పార్కింగ్ చేయాలని, నిబంధనలు అతిక్రమించిన వాహనదారులకు 1000/- జరిమాన విధించడం జరుగుతుందని తెలిపారు. శ్రీ కోట మైసమ్మ తల్లి జాతరకు వచ్చే భక్తులకు, వాహనదారులకు కారేపల్లి పోలీసుల సూచనలు కారేపల్లి, ఇల్లందు మీదుగా శ్రీ కోట మైసమ్మ తల్లి జాతరకు వచ్చే వాహనదారులు పోలంపల్లి క్రాస్ రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన A బ్లాక్ పార్కింగ్ వద్ద లారీలు, ట్రాక్టర్లు, బస్సులు, కార్లను పార్కింగ్ చేసుకోవాలి. గాదెపాడు, గాంధీనగర్ సీతారాంపురం నుండి వచ్చే భక్తులు ఇల్లందు నుంచి లలితాపురం, ఓపెన్ కాస్ట్ రోడ్డు మీదుగా పోలంపల్లి పార్కింగ్ స్థలానికి చేరుకొని వాహనాలను పార్కింగ్ చేసుకోవాలి. ఆటోల పార్కింగ్ కోసం B బ్లాక్ పార్కింగ్‌ను కేటాయించడం జరిగింది. కావున ఆటోలు B బ్లాక్‌లో పార్కింగ్ చేయాలి. C బ్లాక్ పార్కింగ్ స్థలం ద్విచక్ర వాహనాలకు కేటాయించబడింది.

తిరుగు ప్రయాణం

ఏ బ్లాక్, బి బ్లాక్ పార్కింగ్ వాహనాల తిరుగు ప్రయాణంలో సోలార్ ప్లాంట్ యొక్క మెయిన్ గేట్ వద్ద ఉంటుంది. అదేవిధంగా సోలార్ ప్లాంట్ నుండి భాగ్యనగర్ తండా వరకు రోడ్డును డివైడర్ గా ఏర్పాటు చేశాము , డివైదర్ను దాటి వెళ్లిన వాహనాలపై జరిమానా విధించబడుతుందని తెలిపారు.

## పొలంలో గ్రానైట్ లారీ బోల్తా రైతులకు పంట నష్టం



**కారేపల్లి కెరటం న్యూస్ ప్రతినిధి:** కారేపల్లి మండలం గాంధీనగర్ స్మశాన వాటిక కలవర్టు దగ్గర గుర్తుతెలియని గ్రానైట్ లోడు తో వెళ్తున్న హెవీ లారీ ప్రమాదవశత్తు అదుపుతప్పి పొలం కట్టమీద బోల్తా కొట్టింది దీంతో రైతులు గుజ్జర్లపూడి వెంకటయ్య మరియు మోకాళ్ళ బుచ్చి రాములు వరి పంటకు నష్టం వాటిల్లిందని వాపోయారు. కొసమెరుపు ఏంటి అంటే...గ్రానైట్ లారీ అర్ధరాత్రి ప్రమాదానికి గురి కావడంతో తెల్లవారేసరికి లారీని తీసుకొని పరారయ్యారు. గ్రానైట్ రాళ్లు మాత్రం అక్కడే వదిలేసి వెళ్లారని రైతులన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి విచారణ చేపట్టి ఈ గ్రానైట్ రాళ్లు ఎక్కడి నుంచి వస్తున్నాయి ఎక్కడికి వెళ్తున్నాయి అని విచారించి. ఈ రాళ్లను అధికారులు స్వాధీనం చేసుకొని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## బతుకమ్మలతో దేవాలయాలు సందడి

- **వెళ్లిరా బతుకమ్మ మళ్లీ రా బతుకమ్మ**

**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గత తొమ్మిది రోజుల నుంచి చిన్నారులు పెద్దలు బతుకమ్మలతో సంతోషంగా దేవాలయాలలో ఆటపాటలతో సందడి చేస్తూ చివరి రోజు ఎంతో ఉత్సాహంగా బతుకమ్మలను వివిధ రకాల పులు, తంగేడు ఆకు తో పేర్చి వెళ్లిరా బతుకమ్మ మళ్లీ రా బతుకమ్మ అంటూ చిన్నారులు, మహిళలు ఆటపాటలు కోలాటాలతో బతుకమ్మలను నిమజ్జన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. బతుకమ్మ వేడుకల్లో దేవాలయాలు సందడి సందడిగా చిన్నారులు మహిళలు అలంకరణలతో కన్నుల పండుగగా పండగ వాతావరణాన్ని కల్పించాయి. పలువురు మహిళలు





మాట్లాడుతూ ముఖ్యంగా చిన్నారులకు మొబైల్ తో సమయాన్ని గడుపుతున్నారని వారికి బతుకమ్మ పండుగ సందర్భంగా వివిధ రకాల పూలు వాటి విశిష్టత గురించి తెలిసిందని చిన్నారులకు భారతీయ సంస్కృతి సంప్రదాయాలు, బతుకమ్మను పేర్చి విధానం తెలిసిందని తెలియజేశారు.

## శ్రీ శివా దుర్గ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదానం



**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి:** గార్ల మండల కేంద్రం లోని సమత హై స్కూల్ ఆవరణలో ఏర్పాటుచేసిన దేవి శరన్నవరాత్రులలో భాగంగా శ్రీ శివా దుర్గ కమిటీ ఆధ్వర్యంలో గురువారం కమిటీ సభ్యులు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ శ్రీ శివా దుర్గ కమిటీ ఏర్పాటుచేసి 13 సంవత్సరాలు పూర్తిచేసుకున్నమని మా కమిటీకి సహాయ సహకారాలు అందజేస్తున్న మండల పుర ప్రముఖులకు రాజకీయ ప్రముఖులకు ధన్యవాదాలు తెలియజేశారు.

# 9వ రోజు సద్దుల బతకమ్మ సంబరాలు

- **వెళ్లి రావమ్మా మళ్లీ ఏడాదికి రావమ్మా. అని బతకమ్మలను సాగనంపు**
- **ఆఖరి రోజు ధూంధాంగా బతుకమ్మ ముగింపు వేడుకలు.**

**కెరటం న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 10 దుమ్ముగూడెం** :అక్టోబర్ 2 భాద్రపద అమావాస్య రోజున ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమైన బతుకమ్మ సంబరాలు తొమ్మిది రోజులు తిరొక్క రూపాయలతో మహిళలను భక్తులను అలరించిన గురువారంసద్దుల పూల బతుకమ్మతో ముగిశాయి. ఈ వేడుకలు తొమ్మిది రోజుల పాటూ వైభవంగా సాగాయి దుమ్ముగూడెం మండల పరిధిలో గ్రామ గ్రామాన వీధి వీధిన వెలసిన బతుకమ్మల గద్దెల వద్ద ఈ తొమ్మిది రోజులపాటు తలుపు మెరుపుల ప్రత్యేక లైటింగ్, డిజె సౌండ్ లతో తొమ్మిది రోజులపాటు తెలంగాణ సాంప్రదాయాలను పాటిస్తూ కోలాహాలంగా మహిళలు ఆడి పాడి సంతోషంగా గడిపారు. గురువారం ఆశ్వయుజ శుక్ల అష్టమి ( దుర్గాష్టమి) -సద్దుల బతుకమ్మ పండుగలో బతుకమ్మలను గడిచిన రోజుల కన్నా పెద్ద పరిమాణంలో తంగేడు పూలు టేకు పూలు తామర పువ్వులు ప్రకృతిలో దొరికే కొన్ని రకాల పుష్పాలతో బతుకమ్మలను తయారు చేసి అందంగా సుందరంగా అలంకరించారు. ఆఖరి రోజు సంబరాలు అంబరాన్ని అంటాయి . భారీ బతుకమ్మలు తయారు చేసి ఆడిపాడి బతుకమ్మ పాటలకు స్టెప్పులు వేసి మహిళలు బతుకమ్మలను తలకెత్తుకుని ఊరేగింపుగా తీసుకెళ్లి వెళ్లి రావమ్మా మళ్లీ ఏడాదికి రావమ్మా అంటూ సమీప నదులలో చెరువులలో నిమజ్జనం చేశారు. కె లక్ష్మీపురం గ్రామంలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు పిల్ల పెద్దలతో గౌరమ్మని స్మరిస్తూ ఆటపాటలతో ఘనంగా



నిర్వహించారు ఈ కార్యక్రమంలో నంది భద్రమ్మ, యాస జయమ్మ, కనుబుద్ది పద్మ, నంది కృష్ణవేణి కొన్నే విజయ, జిలకర పద్మ అనంతుల, శోభ, గంధసిరి మల్లమ్మ, యశోద, నీలమ్మ, సౌజన్య, సరిత, శైలజ, చంద్రకళ కల్పన, శ్యామల పుష్ప లు పాల్గొన్నారు.